**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),</u>**

**<u>కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,</u>**

**<u>అమరావతి- 522237.</u>**

**ప్రచురణార్థము**

**తేదీ: 20.12.2025**

**<u>రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్., అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ ఐ.ఏ.ఎస్.</u>**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయం- గ్రౌండ్ ఫ్లోర్‌లో "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. గ్రామకంఠాలు, LPS లే అవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్., అడిషనల్ కమిషనర్ ఏ. భార్గవతేజ ఐ.ఏ.ఎస్. గార్లకు అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని కమిషనర్, అడిషనల్ కమిషనర్లు అర్జీదారులకు హామీ ఇచ్చారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేలో అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు.. కమిషనర్ గారి ఆదేశాలమేరకు అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని కమిషనర్ గారు అధికారులకు సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ డే నిర్వహిస్తామన్నారు. అలాగే రైతుల సౌకర్యార్థం CRDA ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజూ పనివేళలలో CRDA సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని..రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రీవెన్స్ డేలో 70 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 51

2. ప్లానింగ్= 10

3. డెవలప్మెంట్ ప్రమోషన్= 6

4. సామాజిక సంక్షేమం= 3

గ్రీవెన్స్ డేలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వసంతరాయడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్(FAC) బి.సురేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్ GV రావు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, ఏ.జి.చిన్ని కృష్ణ, జి. రవీందర్, బి. సాయి శ్రీనివాస నాయక్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే(LA) ఎస్. రవీంద్ర ప్రసాద్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**

ఈనాడు
epaper.eenadu.net

# ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపులు వేగవంతం చేస్తాం

## సీఆర్డీఏ గ్రీవెన్స్ డేలో 70 ఫిర్యాదులు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** సమస్యాత్మక భూముల్లో ప్లాట్లు వచ్చిన రైతులు ప్రత్యామ్నాయ ప్లాట్లు కోరిన వారికి త్వరలోనే ఈ లాటరీ నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో శనివారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కన్నబాబుతో పాటు అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజ హాజరై రైతుల సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. ప్లాట్లకు రోడ్డు పోటు సమస్యలు, వార్షిక కౌలు, ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు, భూ సమీకరణ, గ్రామ కంఠాలు, ఎల్‌పీఎస్ లేఔట్‌లు, రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు తదితర సమస్యలపై ఎక్కువగా అర్జీలు వచ్చాయి. అమరావతిలో భూమి వ్యవహారాలు 51, ప్లానింగ్ 10, అభివృద్ధి, ప్రమోషన్ 6, సామాజిక సంక్షేమం 3 మొత్తం గ్రీవెన్స్ డేకు 70 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, వివిధ విభాగాల అధికారులు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అధికారులు

### లంక భూములను భూ సమీకరణలో తీసుకోవాలి

రాయపూడి లంకలో సర్వే నంబరు 1/ఏ, 400/బిలో 1.44 ఎకరాల భూమికి మా అమ్మమ్మ పేరుతో 30/91బీగా డీకే పట్టా ఇచ్చారు. ఆ భూమిని ఏపీ సీఆర్డీఏ వారు భూ సమీకరణలో తీసుకోవాలని కోరుతున్నాం. **- అచ్చమ్మ, బోరుపాలెం**

### కోర్టు కేసుల్లో ఉన్న భూముల్లో ప్లాటు వచ్చింది

మందడం గ్రామంలో సర్వే.నెం. 226లో నాకు 2 ఎకరాల భూమి ఉంది. భూ సమీకరణలో రాజధాని నిర్మాణం కోసం ఇచ్చాను.

కోర్టు కేసుల్లో ఉన్న భూముల్లో నాకు రెండు ప్లాట్లు వచ్చాయి. ఆ ప్లాట్లను రద్దు చేసి ఈ లాటరీలో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని కోరుతున్నాం.

**- ముప్పాళ్ళ సత్యవతి, మందడం**

Date : 21/12/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :

సాక్షి

# ప్రాధాన్యతా క్రమంలో అర్జీల పరిష్కారం

## సీఆర్డీయే కమిషనర్ కె కన్నబాబు

**తాడికొండ:** అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజ్‌లు అర్జీదారులకు హామీ ఇచ్చారు. రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం 'గ్రీవెన్స్ డే' నిర్వహించారు. అర్జీలను కమిషనర్ కె కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఏ భార్గవతేజ్‌లు స్వీకరించారు. గ్రామకంఠాలు, ఎల్‌పీఎస్ లే అవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యలపై పలువురు అర్జీలు అందజేశారు. అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపగా మిగిలినవి కూడా సత్వరమే పరిష్కరించాలని, అలసత్వం వద్దని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించాలన్నారు.



రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ కన్నబాబు

21/12/2025 | Guntur District | Page : 2
Source : https://epaper.sakshi.com/